ఓం నమో భగవతే శ్రీరమణాయ



# రమణభాస్కర



## (గరగపర్రులో శ్రీ నాన్నగారి ప్రవచనము, 11-5-97)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

దేహం పుడుతుంది, దేహం మరణిస్తుంది. మీ దేహం యొక్క జనన, మరణములతో సంబంధం లేకుండా, నీ మనస్సులో వచ్చే వికారములతో సంబంధం లేకుండా ఒక సత్యవస్తువు నీ హృదయంలో ఉంది. మీదేహం పుట్టిందిగాని దానికి పుట్టుకలేదు, మీదేహం చనిపోతుందిగాని దానికి చావులేదు. ఆ సత్యవస్తువును ధ్యానం చేయటం ప్రారంభిస్తే నీవు దేహబంధం నుండి విడుదల పొందుతావు, నీకు మోక్షం కలుగుతుంది. కుండకు చిల్లులు ఉంటే కుండలో ఎంత నీరుపోసినా అది బయటకు వచ్చేస్తుంది. మనం పోస్తున్నాము అనుకొంటాము చివరకు ఆ నీరు అంతా బయటకు వచ్చేస్తుంది. అలాగే నీ బుద్ధిలో దోషాలు ఉంటే నీవు ఎంత పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా పురోగతి కనబడదు. మనం ఏదో పూజలు, జపాలు చేస్తున్నాముగాని బుద్ధిలో ఉన్న దోషాలనుండి విడుదలపొందాలి అనే తాపత్రయం మనకులేదు, అసలు లక్ష్యం మనకు తెలియటంలేదు.

చెట్టు మొదట్లో నీరుపోస్తే అది అక్కడే ఉండదు చెట్టు యొక్క అన్ని భాగములకు వెళుతుంది. అలాగే మనం దేహభావన లేకుండా బ్రహ్మభావనతో పనిచేస్తే సృష్టి అంతా పులకరిస్తుంది, భగవంతుని కూడా అలంకరించినట్లు అవుతుంది. నోటితో మాటలుచెప్పటం కంటే చేతితో సత్కర్మచేస్తే భగవంతుని అనుగ్రహానికి మనం పాత్రులమవుతాము. జ్ఞానం అనేది మీరు అనుకొన్నంత కష్టంకాదు భగవంతుని అనుగ్రహం పొందిన మరుక్షణంలో మీకు జ్ఞానం కలుగుతుంది. మంచి మాటలు శ్రవణం చేసినా, సత్కర్మచేసినా మనం భగవంతుని అనుగ్రహం సంపాదించుకోవటం కోసమే. ఇతరులపట్ల అసూయ ఉంటే వారు చేసే మంచి పనికూడా చెడ్డ పని క్రింద మనకు కనబడుతుంది. అసూయకు దూరంగా ఉంటే ఎదుటి మనిషి చేసే కృషి, వారిలో ఉన్న మంచి మనకు కనిపిస్తుంది. అసూయ ఉంటే వారి చేసే కృషి, వారిలో మంచి మనకు కనబడదు.

ఈదేహము, లోకము, జన్మలు అన్నీకూడా మనస్సు యొక్క కల్పితములు. ఇవి అన్నీ సత్యం కాకపోయినా మనస్సే వీటిని కల్పించింది కాబట్టి ఇవి అన్నీ సత్యం అని మనస్సు మనకు చెపుతుంది. అది కల్పించిన విషయాలు అసత్యం అని అది ఎలా చెపుతుంది అందు వలన ఇవి అన్నీ సత్యమే అని చెపుతుంది. మనం ఎంత ప్రయత్నం చేసినా మనస్సు ఉన్నంతకాలం మనకు జన్మలు వచ్చేస్తాయి. అందువలన మనస్సును స్వాధీనం చేసుకొనే ఉపాయాలు మనం నేర్చుకోవాలి. ఒక ఇంటిలో పిల్లలు లేరు అనుకోండి. అప్పుడు భార్యా భర్తలు ఒకరి గొడవ ఒకరితో చెప్పకొంటూ కాలక్షేపం చేస్తూ ఉంటారు. ఇంటివద్ద భార్యకు భర్త స్నేహితుడు భర్తకు భార్య స్నేహితుడు. ఆరోగ్యం సరిగా లేక హాస్పటల్‌కు వెళితే అప్పుడు అక్కడ డాక్టర్ స్నేహితుడు. చనిపోయిన తరువాత జీవుడు ప్రయాణం చేస్తాడు. ప్రయాణం చేసే జీవుడికి స్నేహితుడు ఎవరు? అంటే అతను జీవించి ఉండగా చేసిన దానమే అతనికి స్నేహితుడు.

ఇంటిదగ్గర ఉన్న బంధువులుగాని, స్నేహితులుగాని, డాక్టరుగాని అతని కూడా రారు. అతను జీవించి ఉండగా చేసిన దానమే మరణానంతరము స్నేహితుడిగా ఉండి వాడికి సహకరిస్తుంది.

రూపబుద్ధి కలిగినపుడు, నామబుద్ధి కలిగినపుడు ఆలోచన వస్తుంది గాని అవి రెండూ జారిపోయినపుడు తలంపులు, ఆలోచనలు ఆగిపోతాయి. రూపబుద్ధి, నామబుద్ధి ఇవి రెండూ జారిపోతే జ్ఞానం కలుగుతుంది. రూపబుద్ధిని, నామబుద్ధిని పట్టుకొని అహంకారం విజృంభిస్తూ ఉంటుంది. రూపబుద్ధిని, నామబుద్ధిని విడిచిపెడితే ఈ క్షణంలో మీకు ఈశ్వర సాక్షాత్కారం కలుగుతుంది. ఎవడిపేరు అంటే వాడికి ఇష్టం, ఎవడి రూపం అంటే వాడికి ఇష్టం. ఈ ఇష్టమే వాడికి జ్ఞానం రాకుండా అడ్డువస్తోంది అన్నసంగతి వాడికి తెలియటంలేదు. రూపబుద్ధి, నామబుద్ధి ఎప్పుడైతే రాలిపోయిందో ఎప్పుడో శరీరం శవం అవ్వనక్కరలేదు ఈ శరీరంలో ఉండగానే వాడికి జ్ఞానం కలుగుతుంది. మీ బుద్ధిలో ఎన్ని దోషములు ఉన్నా ఒక జ్ఞాని దగ్గర, ఒక మహాత్ముడు దగ్గర కూర్చొన్నప్పుడు మీ ప్రయత్నం లేకుండా దేవుడు ఏ హృదయ స్థానంలో ఉన్నాడో అక్కడకు మీమనస్సు వెళ్ళి పడిపోతుంది. మరణం ఎప్పుడు వస్తుంది అని ఎదురుచూడవద్దు. మరణం రాకూడదు అని కూడా అనుకోవద్దు. ఇవి రెండూ కూడా జీవుడికి చెడ్డే. దేహప్రారబ్దంలో మరణం ఎప్పుడు రావాలో అప్పుడు వస్తుంది. మరణం కోసం ఎదురుచూడకు, మరణం రాకూడదు అని అనుకోవద్దు.

నీకు శరణాగతి మార్గం ఇష్టమైతే దానిలో ప్రయాణం చెయ్యి. విచారణామార్గం ఇష్టమైతే అందులో ప్రయాణం చెయ్యి. ఎందులో ప్రయాణం చేసినా గమ్యం ఒక్కటే. నీకు నచ్చిన మార్గంలో ప్రయాణించి భగవదనుభవంపొందు, కర్మమార్గం ఒకటి ఉంది అంటే మనం చేసే కర్మకాదు నిష్కామకర్మ. నిష్కామకర్మ అంటే శరీరంతో పనిచేయాలి మనస్సులో కోరికలు ఉండకూడదు. కాని మనం ఏమి చేస్తాము అంటేమనస్సులో కోరికలు పెట్టుకొంటాము. శరీరంతో పనిచెయ్యము. అలాకాదు. మనస్సులో కోరికలు పెట్టుకోవద్దు, శరీరంతో పనిచెయ్యి. కర్మఫలం మీద ఆసక్తి లేకుండా పనిచెయ్యి. కర్మఫలాన్ని ఆశించటం వలన ఫలం ఎక్కువరాదు. ఆశించకపోవటం వలన తక్కువరాదు. వచ్చేది ఏదో వస్తుంది. కర్మఫలాన్ని ఆశించటంవలన ఆరోగ్యం పాడవుతుంది. నీ శారీరకారోగ్యం, మానసిక ఆరోగ్యం సరిగా ఉండాలంటే ఆసక్తిలేకుండా పనిచెయ్యి.

అందరి హృదయాలలో ఉన్న పరమేశ్వరుడిని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తూ ఉంటే నీవు సమాజమునకు ఉపయోగపడతావు, నీకు మోక్షం కలుగుతుంది. అప్పుడు ఇంక నీకు ప్రయాణము అక్కరలేదు. జీవుడికి రాకఉంది, పోక ఉంది. జీవుడువస్తాడు. వచ్చినజీవుడు పోతాడు. కాని నీ హృదయంలో ఉన్న సత్యవస్తువుకు రాకలేదు, పోకలేదు, ఆకారములేదు, వికారములేదు. అది స్వతంత్రమైనది. దానిని తెలుకొనేయోగ్యత నీకు లేక అసలు ఆ వుస్తువే లేదు అనుకొంటున్నావు. ఎక్కడయితే సత్యవస్తువు ఉందో అక్కడే జ్ఞానం ఉంది, ఆనందం ఉంది, శాంతిఉంది. ఆసత్యవస్తువు ఎక్కడో నీకు దూరానలేదు. నీ హృదయంలోనే ఉంది. దానిని ధ్యానంచెయ్యి, ధ్యాన్యం చేయగా, చేయగా నీకు దేహబుద్ధి తగ్గుతుంది, ఆత్మబుద్ధి కలుగుతుంది. ఆత్మజ్ఞానం కలుగుతుంది. అప్పుడు మోక్షం వచ్చి నిన్ను వరిస్తుంది.

మనం ఆఫీసులో పనిచేసేటప్పుడు ఎలా పనిచేస్తామో ఇంటిదగ్గర కూడా అలాపనిచేస్తే

మనకుజ్ఞానం కలుగుతుంది. ఆఫీసులో ఏదైనా నష్టం కలిగింది అనుకోండి దానిగురించి పెద్దగా పట్టించుకోము. ఇంటిదగ్గర ఏదైనా నష్టం వస్తే బాగా దుఃఖపడిపోతాము. భావనలో తేడా అంతే. ఆఫీసులో పనిచేసేటప్పుడు అదినాది కాదు అనుకొంటాము. ఇంటిదగ్గర చేసేటప్పుడు నాది అనుకొంటాము. ఆ నాది అన్నదానిలో నుండే మొత్తం అంతా వచ్చేస్తుంది. దుఃఖం వస్తుంది, అశాంతి వస్తుంది. పునర్జన్మహేతువులు మనస్సులో బీజములుగా పడిపోతాయి. నీవు సామాజిక స్పృహకలిగి ఈ ప్రపంచమును దేవాలయంగా భావించి దేవుడిగుడికి వెళ్లినపుడు పూజ ఎలాచేస్తున్నావో అలా సమాజమును దేవాలయంగా భావించి పనిచేస్తే దేవుడు ఉన్నాడా, లేడా అనే విషయంతో సంబంధం లేకుండా నీవు దేవుడిలో ఐక్యం అవుతావు. ఆవిషయం నీకు తెలియకపోవచ్చు. నీకు భక్తి, శ్రద్ధ అవసరం. మాట్లాడేమాటకు, చేతితో చేసేపనికి దూరం ఉండకూడదు. మాటకు, చేతకు దగ్గర సంబంధం ఉండాలి. ఆలోచన విషయంలో, తలంపులవిషయంలో జాగ్రత్తగా ఉండాలి. మనస్సు ఎప్పుడు ఏదో ఒకటి ఆలోచిస్తూ ఉంటుంది. ఆలోచన విషయంలో జాగ్రత్తగా ఉండు. రాబోయే జన్మకు కారణములు అన్ని మనస్సులోనే ఉన్నాయి. మాయ అంతా మనస్సులోనే ఉంది. నీవు విచారణచేస్తే మనస్సు నశిస్తుంది. విచారణ చేసే అర్హతనీకు లేకపోతే ఇష్టదేవతను తీసుకొని నిరంతరము ధ్యానం చేసినా మనస్సు నశిస్తుంది. నీవు ఏ మార్గంలో ప్రయాణం చేసినా మనస్సు నశించాలి. అది చూసుకో.

జగత్తు, జీవుడు, ఈశ్వరుడు అసత్యం అని కొంతమంది చెపుతున్నారు. ఇవిమూడూ సత్యం అనికొంతమంది చెపుతున్నారు అని భగవాన్‌తో అంటే ఇవిమూడూ ఉన్నాయని చెప్పినా, ఇవిమూడూ లేవుఅనిచెప్పినా నీవు ఆ మూడింటి చుట్టుతిరుగుచున్నట్లే అర్థం. ఈ మూడింటికి అతీతంగా ఒక పరమార్థం ఉంది. ఈ మూడు ఉన్నాయని చెప్పనక్కరలేదు, లేవు అని చెప్పనక్కరలేదు. నీవు నీవులాగ ఉండు ఆత్మగాఉండు. నీవు ఎప్పుడైతే చైతన్యస్థాయిని అందుకొన్నావో ఈ మూడింటి గొడవ నీకు రాదు. ఆ మూడు ఉన్నాయని చెప్పినా, లేవు అని చెప్పినా నీవు ఆగొడవలో ఉన్నట్లే అందువలన అవిఉన్నాయి, లేవు అనేగొడవ నీకువద్దు నీ గొడవ ఏదో నీవు చూసుకో. నీపనిఏదో నీవు చూసుకో. ఈ ప్రపంచంలేదు, లేదు అనినోటితో మాటలు చెప్పటం వలన ప్రయోజనం లేదు. నీ మనస్సు ఎంతకాలం అయితే హృదయంలో అణగలేదో అంతకాలం ప్రపంచం ఉన్నట్లే నీకు కనిపిస్తుంది. కలలో ఉన్నంతసేపు కలనిజంలాగ కనిపిస్తుంది. జాగ్రదావస్థలోనికి వచ్చాక కలనిజంకాదు అని నీకు తెలుస్తుంది. మెలుకువ వచ్చాక కలనిజంకాదు అని ఎంత స్పష్టంగా నీకు తెలుస్తుందో జాగ్రదావస్థలో నీ మనస్సు హృదయాకారం చెందినపుడు ప్రపంచం నిజం కాదు అని అంతస్పష్టంగా నీకు తెలుస్తుంది. అది సాధించటానికి ప్రయత్నంచెయ్యి. అంతేగాని ప్రపంచం ఉందా లేదా, జీవుడు ఉన్నాడా లేడా, ఈశ్వరుడు ఉన్నాడా లేడా అనే గొడవలలోనికి వెళ్లకు. ఆమాయలో పడవద్దు. Direct గా వస్తువును అందుకోవటానికి ప్రయత్నించు.

భక్తిగా, శ్రద్ధగా, మనస్సులో మినహాయింపులు లేకుండ, హృదయపూర్వకంగా సమాజమునకు మీరుచేసే నిష్కామకర్మే నిజమైన ప్రార్థన, నిజమైన నమస్కారము భగవాన్ వచ్చేటప్పటికి చేసేపనులు మానివేసి ప్రక్కకు తప్పకొనేవారు, దూరంగా వెళ్లిపోయేవారు. అదిచూసి భగవాన్ అన్నారు. నన్నుచూసి దూరంగా వెళ్లిపోతున్నారు నేను పామునుకాదు, నేను సింహన్ని కాదు. నేనూ మీలాంటివాడినే.

మీలోఉన్నదే నాలోఉంది. మీలో లేనిదినాలో ఏదిలేదు. మీలో మీరు ఎలా ఉంటున్నారో నాతోకూడా అలాగే ఉండండి. నేను వచ్చినప్పుడు మీరు చేసేపని మానివేయటం, నుంచోవటం, దూరంగా వెళ్ళిపోవటం ఇది బాగలేదు. మీరుచేసేపనులు శ్రద్దగా చేసుకోండి. శ్రద్ధగా పనిచేసుకోవటమే మీరు నాకు పట్టేనిజమైన నమస్కారము అని చెప్పారు.

స్వార్ధంలేకుండా మాట్లాడాలి, చేప్పేమాటలు ప్రియంగా ఉండాలి, మాటలలో నేర్పుఉండాలి. ఎదుటివాడికి ఆమాటలు హితువుగా ఉండాలి. వాడిమనస్సుకు పట్టాలి. అలామాట్లాడటం, అలాపనిచేయటం కూడా యోగంతోసమానం. అలాప్రాక్టీసు చేస్తే దేవుడు ఉన్నాడు, లేడు అనే దానితో సంబంధంలేకుండా నీవు యోగివి అవుతావు. ఒక మంచిపనిచేయమంటే కొద్దిసేపు చేస్తారు. అలసట వచ్చేసింది రేపుచేద్దాము అనుకొంటారు. ఎవడిమీద అయినా కక్ష తీర్చుకోవటానికి ఢిల్లీ నాలుగుసార్లు తిరిగినా మనకు అలసట అనిపించదు. ప్రతీకారం అలా ఉంటుంది. పని పనికోసమే అనుకొని చేసేపనులు చాలాతక్కువ ఉంటాయి. ఉద్రేకంతోచేసే పనులు ఎక్కువ ఉంటాయి. పని పనికోసమే చేసేబుద్ధిమానవుడికి తక్కువుగా ఉంటుంది. పని ఫలితం కోసంకాదు, పని గౌరవంకోసంకాదు. పని పనికోసమే చేస్తేవాడు యోగి అవుతాడు. రాబోయే జన్మకు కారణములయిన బలహీనతలు అన్నీ ఈ జన్మలోనే కాలి బూడిద అవుతాయి. చైతన్యస్థాయిని అందుకొంటాడు.

ఒక అమ్మగారు చెపుతున్నారు. నాకు దేవుడు అంటే చాలా ఇష్టం. కాని నా భర్తకు నేను అంటే చాలా ఇష్టం. మరల జన్మలోకూడా నేనే భార్యగా రావాలి అని ఆయన కోరుకొంటున్నారు. నాకు మాత్రం జన్మవద్దు, జన్మవస్తే మరల దుఃఖం వస్తుంది, మోక్షం కావాలి అని నేను కోరుకొంటున్నాను. కాని ఆయన ప్రార్థన నాగమ్యానికి అడ్డు వస్తుందేమో అంటున్నారు. మీరే భార్యగా ఉండాలి అనే మీ భర్తయొక్క కోరికకంటే మోక్షం పొందాలి అనే మీ కోరిక బలంగా ఉంటే మీకోరిక నెరవేరుతుంది, మీ ఆయన కోరిక నెరవేరదు. అలా కాకుండా మోక్షం పొందాలి అనే మీకోరిక కంటే మీరే భార్యగా ఉండాలి అనే మీ భర్త కోరిక బలంగా ఉంటే ఆయన కోరిక నెరవేరుతుంది. అందువలన భగవంతుని తెలుసుకోవాలి అనే కోరిక బలంగా ఉండాలి. బలాన్ని, విశ్వాసాన్ని పెంచుకోండి. మీ సిన్సియారిటీని భగవంతుడు చూస్తాడు. మీకోరిక బలంగా ఉంటే దేవుడు నెరవేరుస్తాడు.

ధ్యానం చేస్తున్నాము. పురోగతి కనబడటంలేదు ఎందుకు అని అడుగుతున్నారు. మనం చేసే ధ్యానం కంటే మనలో ఉన్న కోరికల యొక్క వేగం, వాసనల యొక్క వేగం, మనస్సు బాహ్య విషయాలమీదకు వచ్చే వేగం ఎక్కువగా ఉన్నప్పుడు ధ్యానం చేసినా ఆ ప్రవాహములో ఇది కొట్టుకొని పోతుంది. ఏదో కొంచం ధ్యానం చేస్తూ ఉంటే ఫలితం మనకు ఎందుకు తెలియటంలేదు అంటే కోరికల యొక్క వేగంలో అది కొట్టుకొనిపోతోంది. దీనికి భగవాన్ చెప్పిన సమాధానం ఏమిటి అంటే ధ్యానం చేసినపుడు దానికి ఫలితంలేదు అని నీకు ఎలా తెలుసు అన్నారు. నీవు ధ్యానం చేస్తున్నావు. చేసినదానికి ఎంతో కొంత ఫలితం వస్తుంది. అది నీకళ్ళకు కనబడటంలేదు కాబట్టి ఫలితం లేదు-అనుకొంటున్నావు. నీవు ఎంత చిన్నపని చేసినా దానికి ఫలితం లేకుండా ఉండదు. అది మీ కళ్ళకు కనబడకపోవచ్చు. అభివృద్ధి అనేది నీకు తెలియకపోవచ్చు గురువుకు తెలుస్తూ ఉంటుంది. భౌతిక అభివృద్ధిని అంచనా వేసినట్లు ఆధ్యాత్మిక అభివృద్ధిని అంచనా వేయలేము. ఆది

నీకళ్లకు కనబడదు. ఏదోకొంత ప్రయత్నంచేసి ఎంతదూరం వచ్చాము, ఎంత దూరం వచ్చాము అనిచూసుకోవద్దు. నీవు చేసేపని భక్తితో, శ్రద్ధతో చెయ్యి. అభివృద్ధి అనేది గురువుచూసుకొంటాడు. అది నీకు తెలియదు. నీకళ్లకు కనిపించనంతమాత్రంచేత, నీబుద్ధికి గ్రహింపులేనంత మాత్రంచేత అభివృద్ధిలేదు అని చెప్పటానికి వీలులేదు.

ధ్యానం చేస్తూ ఉంటే కొంతశాంతివస్తోంది. దానిని అనుభవిస్తున్నాను. అందినట్లే అందిమరల అదిపోతోంది ఎందుకు అని అడుగుతున్నారు. నీవు చేసేధ్యానం ఇంకా సహజస్థితికి రాలేదు. ముక్కులోగాలి నీ ప్రయత్నంలేకుండా తిరుగుతోంది. గాలిలోపలకు వెళుతోంది, బయటకు వస్తోంది. అది నిర్మలంగా, సహజంగా జరుగుతోంది. అంతనిర్మలంగా, అంతసహజంగా కనుక నీకుధ్యానం సాగుతూ ఉంటే నీహృదయంలో ఉన్న వస్తువు నీకు తెలుస్తుంది. అప్పుడు నీకు వచ్చిన అనుభవం శాశ్వతమవుతుంది. ఎవడికైతే రజోగుణబుద్ధి, తమోగుణబుద్ధి ఉందో వాడు గుడులుచుట్టు తిరిగినా, నదులలో స్నానంచేసినా వాడికి జ్ఞానం కలుగదు. సాత్వికబుద్ధిలేనివాడికి జ్ఞానం కలుగదు. సాత్వికబుద్ధికలగాలి. సాత్వికబుద్ధి ఉన్నవాడు సాత్వికకర్మచేస్తాడు. సాత్వికకర్మచేస్తే వాడికి జ్ఞానం సంపాదించే అర్హతను సాత్విక కర్మే తెచ్చిపెడుతుంది.

నదులలో స్నానాలు చేయటం వలన పాపాలు పోతాయా అని అడిగితే రామకృష్ణుడు చెప్పినది ఏమిటి అంటే మీరు స్నానానికి వెళ్లేముందు పాపాలు అన్నీ అక్కడ గట్టుమీద ఉన్న చెట్టుమీద వాలుతాయి. నీవు స్నానం చేసిబయటకు రాగానే అవి వచ్చిమరల నీనెత్తిమీద వాలతాయి అనిచెప్పారు. అంటే నీవు సాధనచేసి, ప్రయత్నంచేసి ఎరుకలో వాసనలను బలహీనం చేసుకోవాలిగాని చమత్కారాల వలన, మంత్రాలవలన, మహిమలవలన అవిపోవు. కష్టపడి పనిచేసుకోవటం వలన అదృష్టంవస్తుందిగాని అదృష్టం అరచేతులలోలేదు. కష్టపడి పనిచేస్తే నీవుచేసేపనే ఐశ్వర్యంగా మారుతుంది.

మాకుజ్ఞానం ఎలాకలుగుతుంది అని అడిగితే Deep Enquiry Constant Meditation వలన జ్ఞానం కలుగుతుంది అని చెప్పారు. నుయ్యిత్రవ్వేటప్పుడు కొద్దిగా త్రవ్వి వదిలిపెట్టము. నీరు పడేవరకు మట్టితీస్తూనే ఉంటాము. అదేవిదంగా నీహృదయంలో ఉన్న సత్యమును తెలుసుకొనే వరకూ నీవు విచారణ చేస్తూ ఉండవలసిందే. నిరంతరము ధ్యానం చేయాలి. దేనినైతే నిరంతరము ధ్యానం చేస్తున్నామో దానిని ఈనాటికయినా, ముందునాటికయినా, ఈజన్మలో కాకపోతే రాబోయే జన్మలో అయినాపొందితీరుతావు. నీ ప్రయాణం సరిగా ఉందోలేదో చూసుకో. నీవు సరియైన మార్గంలో ప్రయాణించు నెమ్మదిగా వెళ్లినా గమ్యానికి చేరతావు. నీవు తప్పమార్గంలో ప్రయాణంచేస్తే ఎంతస్పీడుగా ప్రయాణం చేసినా గమ్యానికి చేరలేవు.

గురువుకూడా ఒకోసారి మహిమలు చూపిస్తూఉంటాడు. మహిమలు మహిమలకోసం చూపించడు. ఆయన మీద విశ్వాసం పెంచటంకోసం, ఆయనతో కట్టేసుకోవటంకోసం, మనయొక్కలోతులు పెంచటంకోసం మహిమలు చూపిస్తాడు మనం ఎవరిమో మనం తెలుసుకోవటం కోసం మహిమలు చూపిస్తాడు. మహిమలు మహిమల కోసం కాదు మనకు విశ్వాసంపెంచి, జ్ఞానోదయం కలగజేయటం కోసం మహిమలు చూపిస్తాడు. నిజమైన గురువు